ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

| సంపటి : 4 | సంచిక :8 | హైదరాబాద్ | శుక్రవారం | నవంబర్ 6 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

# డాక్యుమెంట్ రైటర్ల పేరుతో భారీగా వసూళ్లు ....

## రంగారెడ్డి జిల్లా చంపాపేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్




●ఆమ్యామ్యాల మత్తులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ?

●రంగారెడ్డి జిల్లా చంపాపేట్ సీనియర్ అసిస్టెంట్ కు అండదండలు మెండుగా ?

●విచ్చలవిడిగా డాక్యుమెంట్ రైటర్ల రూల్స్..!

●సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో దస్తావేజుల లేఖరి షాపుల నిర్వహణ...!

●ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు 30,000 ముప్పయి వేల రూపాయల నుండి 50,000 యాభై వేల రూపాయలకు పైగా అక్రమ వసూళ్ల ఆరోపణలు వినిపిస్తున్నాయి !

●ప్రభుత్వ నిబంధనలు అమలు కాకపోవడం పై విమర్శలు :!

●డాక్యుమెంటు రైటర్ల పేరుతో భారీగా వసూళ్లు ?

●సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిండికేట్ గా మారిన డాక్యుమెంట్ రైటర్లు !

●నిద్ర మత్తులో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం ?

●రిజిస్ట్రేషన్ అధికారుల తీరుపై గుప్పు మంటున్న విమర్శలు !

●రిజిస్ట్రేషన్ కోసం వచ్చే అప్లికెంట్స్ పై అదనపు భారం !

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం రంగారెడ్డి జిల్లా చంపాపేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:చంపాపేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు మరియు సీనియర్ అసిస్టెంట్ కు అసిస్టెంట్ హవా ?అధికారులంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి ?రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల ఇష్టరాజ్యం?ఏమైనా పెద్ద రిజిస్ట్రేషన్లు చేయాలంటే లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అని ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి




ఎలాంటి అధికార అనుమతులు లేకుండా డాక్యుమెంట్ రైటర్లు !




ప్రజలను నయానో భయానో బెదిరించి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ వెనుక ఎవరు ? సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా ఎలా ఎందుకు పెరిగింది !రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమ వసూళ్ల ఆరోపణల నిజ నిజాలు ఏమిటి ?ప్రభుత్వ నిబంధనలు ఎందుకు అమలు కావడం లేదు ?అధిక ప్రభుత్వ చలాన్లు ప్రజలపై అదనపు భారం !

## ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం !

ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కినట్లు వ్యవహరిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి !రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో అనధికారిక డాక్యు మెంట్ రైటర్ షాపులు వెంటనే తొలగించాలి !అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు :ప్రజలకు సులభంగా పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలందించాలి !తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరుగుతున్న తీరుమారని ప్రభుత్వ అధికారులు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



# అప్పలాయ చెరువు గ్రామ సర్పంచ్ పెద్దమ్మల సత్యం ముదిరాజ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

## అంతిమయాత్రలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 5 సిద్దిపేట:నంగునూరు మండలం అప్పలయ చెరువు గ్రామ సర్పంచ్ పెద్దమ్మల సత్యం ముదిరాజ్ గారు మృతి చెందారనే విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వెంటనే వారి నివాసానికి చేరుకొని అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యం ముదిరాజ్ గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించిన పెద్దమ్మల సత్యం ముదిరాజ్ గారి మరణం అప్పలయ చెరువు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# దివంగత ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి

## రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన కొమ్మూరి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం,కొన్నె గ్రామానికి చెందిన దివంగత ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఈరోజు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి



అండగా నిలుస్తూ ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.దివంగత లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు, ఆయన భార్యకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల కోసం, తెలంగాణ ఉద్యమం కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమకారుల సేవలను మరువలేమని,వారి కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం మన బాధ్యత అని ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ,వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మానవతా దృక్పథంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్.అద్దంకి దయాకర్,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్,చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం,పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,జనగామ నియోజకవర్గ మండల పట్టణ గ్రామ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న సర్పంచ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం, చుంచనకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్.గొర్రె శ్రీనివాస్.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను పరిశీలించి తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఇస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువులో బాగా ప్రతిభ కనబరిచే విధంగా సహాయ సహకారాలు అందించాలని విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని సూచన ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. జ్యోతిలక్ష్మీ,ఉపాధ్యాయులు వెంకటేష్,శారద,రజిత,పూజ,గ్రామ సెక్రెటరీ.రాంబాబు,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సీఆర్‌డీ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**-మున్సిపాలిటీలు,పట్టణ ప్రాంతాలు,ఆవాస గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలి**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం,రాంసాగర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ మాట్లాడు తు ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీలు పట్టణ ప్రాంతాలతో పాటు వాటి పరిధిలోని ఆవాస గ్రామాల్లో కూడా అమలు చేసి పేదలకు పని కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు ఎనమిది వందల వందల రూపాయలు కూలి చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా ఉపాధి హామీ కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్న రెండు పూటలా ఫోటోలు తీసే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు ఈ డిమాండ్ల సాధన కోసం శుక్రవారం రోజున హైదరాబాద్‌లోని సీఆర్‌డీ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు చింతల ఇంద్రుడు,జనమ్మగారి బాల్ రెడ్డి,పాకనాటి గోపాల్,చింతల శంకరయ్య,పాకనాటి యాదగిరి,తాడూరి కిష్టయ్య,జంగా నర్సయ్య,చింతల సత్తెమ్మ,నీల స్వరూప, చింతల సుభద్ర,పాకనాటి సత్తెమ్మ,చింతల జ్యోతి,ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మమేకం కావాలి

## ఆర్ జె డి సోమిరెడ్డి...



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 5):తల్లి తండ్రులు ఉపాధ్యాయులతో మమేకం కావాలని ఆర్ జే డి సోమిరెడ్డి అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి రీజనల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మమ్మద్ అబ్దుల్ ఘని, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ జె డి సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదివే ప్రతి విద్యార్థి తల్లి తండ్రులు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మమేకం కావాలని, విద్యార్థుల పురోగతి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని తెలుపుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లా వాసి కావడం మీ అందరి అదృష్టమని, పక్కనే కొడంగల్ నియోజకవర్గంహకింపేట్ లో ఎడ్యుకేషన్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని,మీరందరూ అక్కడ ప్రారంభించబడే విద్యాసంస్థల్లో వివిధ కోర్సులు చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని మాట్లాడుతూ మన వికారాబాద్ జిల్లాలో 100% ఉత్తీర్ణత సాధించాలని దోమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించుకొని దోమకే గర్వకారణంగా ఎదగాలని కోరారు. ఈ తల్లిదండ్రుల సమావేశ అజెండాలో భాగంగా హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు.సమ్మేటివ్ అసెస్మెంట్ లో 500 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. మిగతా విద్యార్థులు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు,గ్రామ ప్రథమ పౌరులు మాలిస్ శివకుమార్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకట్, ఎంపీడీవో గ్యామ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ని...

## మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని,యువ నాయకులు,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ని కాంగ్రెస్ సేవాదళ్ జనగామ జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేష్,కాంగ్రెస్ సేవాదళ్ జనగామ పట్టణ అధ్యక్షుడు కవిడే శ్రీనువాసు,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులతో ఆత్మీయంగా సమావేశమై,పార్టీ కార్యక్రమాలు, సేవాదళ్ బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.

# భూగర్భ జలాలను కాపాడుకోవాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బిజ్జురి రవికుమార్,తెలంగాణ సాంస్కృతిక సారథి ఆదేశాల మేరకు మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం ఎల్ నినో ప్రభావం ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆటపాట నాటికల రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఎల్ నినో కరువు ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలని నీటిని వృధా చేయకూడదని ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పొలాల దగ్గర పంట కుంటలు,నీటి కుంటలు,పశువులకు పశుగ్రాసం సమకూర్చుకోవాలని వనమహోత్సవంలో మొక్కలు నాటి భూతాపాన్ని నివారించాలని ప్రతి ఒక్కరు చైతన్యవంతులై ఎల్ నినోను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,మరియు తెలంగాణ సాంస్కృతిక సారధి గజ్వేల్ బృందం లీడర్ పిల్లిట్ల శ్యామ్,పుల్లూరు యాదగిరి,సారధి,కవి గాయకులు.పిన్నింటి రత్నం,దూమ్మిట్ట గెంటే హరిప్రసాద్,సనువాల కనకయ్య,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,డప్పు తండ బిక్షపతి,బండారు నర్సయ్య,పద్మ,శైలజ, మమత,తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**-ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఆకునూరు సర్పంచ్ కొమ్ముర‌వి**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలం,ఆకునూర్ గ్రామంలో ని జడ్.పి.హెచ్.ఎస్. హై స్కూల్లో వీబీజీ రాంజీ. పథకంలో భాగంగా భూగర్భ జలాల పరిరక్షణ లక్ష్యంగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించారు.సర్పంచ్ కొమ్ము రవి,భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.మురుగునీటి వృథాను అరికట్టి,భూగర్భ జలాల పెంపునకు ఇవి దోహదపడతాయని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారీ పల్లవి భాస్కర్,పాలక వర్గం,ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

**-దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**
**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**
**- మండల పార్టీ అధ్యక్షులు యెన్నం రాజేందర్ రెడ్డి**



నార్సింగి మన ప్రజాప్రతినిధి ముకుంద్ నవంబర్ 5:నార్సింగి:నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై,లబ్ధిదారుడి కుటుంబంతో కలిసి ఇంటిని లాంఛనంగా ప్రారంభించి గృహప్రవేశం చేయించారు. ఆయన వెంట నార్సింగి మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం.గత పదేళ్లుగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుస్తోంది. దుబ్బాక నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా నా వంతు కృషి చేస్తాను అని అన్నారు.మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పేదలకు నిజమైన సంక్షేమం అందుతుందని,చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యేన్నం రాజేందర్ రెడ్డి, టిపిసిసి సేవాదళ్ ఇరప్ప యాదగిరి యాదవ్, డిసిసి జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి, సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి రాజేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ బొమ్మగారి ప్రభాకర్, మండల సీనియర్ నాయకులు అంచనూరి రాజేష్, బాలరాజు గౌడ్,ూవీజ డైరెక్టర్ రఫీక్, గ్రామ అధ్యక్షులు ఎండి అన్వర్, ఆకుల నరేష్ బాచి, జానీ, శ్రీధర్ రెడ్డి, సుధాకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# గుర్రంపోడులో ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక: నవంబర్ 5 గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యల నివారణే ధ్యేయంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అత్యంత వేగంగా, ముమ్మరంగా సాగుతున్నాయి. స్థానిక సర్పంచ్ జాల యాదయ్య పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షిస్తున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సౌకర్యార్థం చేపట్టిన ఈ మహత్కార్యానికి స్థానికులు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాల యాదయ్య విలేకరులతో మాట్లాడుతూ.. గుర్రంపోడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగానే ఈ విస్తరణ పనులు చేపట్టినట్లు వివరించారు. రాబోయే కాలంలో పెరగనున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, శాశ్వత పరిష్కారం కోసం రోడ్డును వెడల్పు చేస్తున్నట్లు తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తయి, ప్రజలకు అందుబాటులోకి రావాలంటే గ్రామస్తుల మద్దతు ఎంతో అవసరమన్నారు. గ్రామ ప్రజలందరూ ఎలాంటి విభేదాలు లేకుండా, స్వచ్ఛందంగా రోడ్డు విస్తరణ పనులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చలమల్ల ఏడుకొండలు, జాల నరసింహ, షేక్ మహబూబ్, పోలేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమ మండల కేంద్రంలో వ్యకాస కరపత్రం విడుదల...

**ఉపాధి హామీ కూలీలు, ప్రజలు నవంబర్ 6న హైద్రాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయొద్దు 200 రోజుల పని కల్పించాలి, రోజుకు రూ.800 కూలీ చెల్లించాలి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య పిలుపు**



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 5):తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పాల్గొనాలని కోరుతూ గురువారం దోమ మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పేదలు, వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మండల కేంద్రాలు, నగర పంచాయతీల ఏర్పాటు పేరుతో అనేక గ్రామాలను వాటిలో విలీనం చేయడం వల్ల ఆయా గ్రామాల్లో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని,దీనివల్ల వేలాది మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం వల్ల గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా లభించే హక్కులు దెబ్బతింటున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, రోజుకు రూ.800 కూలీ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో తాగునీరు, మెడికల్ కిట్, సమ్మర్ అలవెన్సులు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల ఖాళీలను భర్తీ చేయాలన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, పట్టణ ప్రాంతాలకు విలీనమైన గ్రామాల్లో కూడా ఉపాధి హామీ పనులు కల్పించాలని, ఉపాధి హామీ కూలీల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ధర్నాలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. సత్యయ్య,మండల అధ్యక్షులు రఘురామ్, నాయకులు మహిపాల్ రెడ్డి,శీను,మొగులయ్య, మోహన్, రాములు,మొగులయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపల్లిలో సెహగల్ ఫౌండేషన్ చేయూత
# వాటర్ ప్లాంట్ సోలార్ లైట్లు ఏర్పాటు




నార్సింగి మన ప్రజాప్రతినిధి ముకుంద్ నవంబర్ 5:నార్సింగి:నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో గ్రామ సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి రాజేశ్వర్ గౌడ్ సెహగల్ ఫౌండేషన్,పరివర్తన్ ఎణఖీజ బ్యాంక్ వారి సహకారంతో గ్రామంలో మూడు కీలక అభివృద్ధి పనులను చేపట్టారు.గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన శుద్ధ జల పథకం (వాటర్ ప్లాంట్) ను గ్రామంలో ఏర్పాటు చేశారు.దీంతో గ్రామస్తులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది.అలాగే గ్రామంలో రాత్రి వేళల్లో వెలుగులు నింపేందుకు ప్రధాన కూడళ్లలో సోలార్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని వల్ల విద్యుత్ ఆదాతో పాటు గ్రామస్తులకు రక్షణ కూడా లభిస్తుంది.గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి రక్షిత తాగునీరు అందించేందుకు వాటర్ ఫిల్టర్లను అందజేశారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు సర్పంచ్ తీసుకున్న ఈ చర్య పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. తమకు సహకారం అందించిన సెహగల్ ఫౌండేషన్, ఎణఖీజ పరివర్తన్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులతో నార్సింగి మండలంలోనే ఆదర్శ గ్రామంగా నర్సంపల్లి నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యేన్నం రాజేందర్ రెడ్డి టిపిసిసి సేవాదళ్ ఇరప్ప యాదగిరి యాదవ్, డిసిసి జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి,గ్రామ సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి రాజేశ్వర్ గౌడ్ ఉపసర్పంచ్ బొమ్మగారి ప్రభాకర్,సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్, మండల సీనియర్ నాయకులు రాజేష్,ూవీజ డైరెక్టర్ రఫిక్,గ్రామ అధ్యక్షులు ఎండి అన్వర్, వార్డు సభ్యులు సందీప్, ఉడుత సంగీత, ఉడుత సంతోష్,ఎండి ఖలీల్,రెడ్డిగారి మీనా, పెద్దలు, యువకులు, మహిళలు, సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాశం గోపాల్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 5 గుర్రంపోడు:నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం ఒక వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వివాహ మహోత్సవానికి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కల్యాణ వేదికపై అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకలో నూతన వధూవరులైన అక్షర – రమేష్‌లను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. పురోహితుల వేదమంత్రాల సాక్షిగా వధూవరులపై అక్షింతలు వేసి, వారి వైవాహిక జీవితం నూరేళ్ల పాటు పచ్చగా, సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం వధూవరుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి వివాహ శుభాకాంక్షలు అందజేశారు.ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి , వేముల యాదయ్య, మేక రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు వధూవరుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని నూతన దంపతులను దీవించారు.

# ఉద్యమనాయకుడి కుటుంబానికి అండగా నిలిచిన
# మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గ:జనగామ నియోజకవర్గం.బచ్చనపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు వేముల లక్ష్మణ్ గౌడ్,అప్పుల బారంతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న,జనగామ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీ మతి కడకంచి బాలమని శ్రీనివాస్,వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ లక్ష రూపాయల ఆర్థిక సాయం చేశారు.అంతే కాకుండా ఆయన భార్యకి పార్టీ అధిష్టానంతో మాట్లాడి ఉద్యోగం ఇప్పిస్తామని మరియు పిల్లల భవిష్యత్తు తమ బాధ్యతగా భావిస్తూ వారి ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నాయకుడు కుటుంబం కాలంలో ఒంటరిగా లేదని,వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చైర్పర్సన్ తెలిపారు





# ప్రతి ఉపాధ్యాయునికి పదవివిరమణ సహజం



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 5):ప్రతి ఉపాధ్యాయునికి పదవి విరమణ సహజమని జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ దనేశ్వర్ ఒక ప్రకటనలో అన్నారు. దోమ మండల పరిధిలోని మోత్కూర్ లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపు చంద్ పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కూర్ పాఠశాలలో విద్యార్థుల,తల్లి తండ్రుల పట్ల వారు అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా, స్థానిక సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్,బొంరాస్ పేట్ ఎంఈఓ హరిలాల్, దోమ మండల ఎంఈఓ వెంకట్, మాజీ డిప్యూటీ సర్పంచ్ కర్ణం శ్రీకాంత్,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బోయిని వెంకటయ్య,కార్యదర్శి రవీందర్ రెడ్డి,సంభంధిత పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది!




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. వేముల లక్ష్మణ్ గౌడ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి,తెలంగాణ ఉద్యమ కారులకు తీరని లోటని మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రేమలతా రెడ్డి, బచ్చన్న పేట మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్య క్షులు సతీష్ రెడ్డి అన్నారు.గురువారం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్య మంలో చురుగ్గా పాల్గొని రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్య మకారుడి కుటుంబానికి జరిగిన అన్యాయం బాధాకరమన్నారు.లక్ష్మణ్ గౌడ్‌కు చెందిన జేసీబీని సీజ్ చేసి భారీ పెనా ల్టీలు విధించడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని, వారి తాతల కాలం నుంచి సాగు లో ఉన్న ఏడున్నర ఎకరాల భూమికి సంబంధించిన ధరణి పాస్‌బుక్‌లను ఎలాంటి సముచిత కారణం లేకుండా తొలగించడంతో తీవ్ర మానసిక ఆవేదనకు గురయ్యారని పేర్కొన్నారు.ఈ పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక కలెక్టర్ బాధ్యత వహించాలని,తమ దృష్టిలో ప్రభుత్వ వేధింపుల కారణంగా జరిగిన హత్యతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మణ్ గౌడ్ భార్య బి.ఫార్మసీ పూర్తి చేసిన విద్యావంతురాలని, ఆమెకు వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశా రు. తొలగించిన ఏడున్నర ఎకరాల భూమి రికార్డులను వెంటనే పున రుద్ధరించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన రెండు వందల యాభై గజాల స్థలం తదితర హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు పది లక్షల ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ఆదుకుందని గుర్తుచేశారు.ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇప్పటికే లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారని, బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ కుటుంబానికి,వారి పిల్లలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని సతీష్ రెడ్డి,జామున భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ జామున మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటూ శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని,లక్ష్మణ్ గౌడ్ బీఆర్ఎస్ ఉద్యమ పార్టీతో పనిచేసినప్పటికీ పార్టీ ఆదుకోలేదంటూ కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.లక్ష్మణ్ గౌడ్ మరణానికి సంబంధించి గ్రామస్తులు చెబుతున్న ఇతర వ్యక్తిగత,వ్యవసాయ సంబంధిత సమస్యలు,వనరుల కొరత,వర్షాభావ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.వాస్తవాలను తెలుసుకోకుండా ఆయన మరణాన్ని రాజకీయాలకు వాడుకోవడం తగదన్నారు.స్థానికంగా ఎవరైనా మరణిస్తే కనీసం పరామర్శించడానికి కూడా రాని నాయకులు ఇప్పుడు వందలాది మందితో వచ్చి రాజకీయాలు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయాలు కాంగ్రెస్ నాయకులే చేస్తున్నారని మండిపడ్డారు.లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా నిలవడం కంటే ఆయన మరణాన్ని రాజకీయ అంశంగా మార్చి బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేయడమే కాంగ్రెస్ నాయకుల లక్ష్యంగా కనిపిస్తోందన్నారు.అలాగే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచారంటూ పదేపదే ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఓటర్ల జాబితా సవరణ,ఓట్ల తొలగింపు ప్రక్రియ ఎన్నికల నిబంధనల ప్రకారమే జరుగుతుందని స్పష్టం చేశారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా,ఆర్థికంగా బలవంతులకే పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు.లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా నిలవడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని,ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని జామున,సతీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# రోస్టర్ పాయింట్లలో సవరణలు చేపట్టాలి




మన ప్రజా ప్రతినిధి అంబర్‌పేట భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా :శాస్త్రీయ గణాంకాలు, జనాభా నిష్పత్తి ఆధారంగా అన్ని వర్గాలకు న్యాయం చేయాలిఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్యఅక్బర్‌పేటభూంపల్లి, నవంబర్ 5:తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ, నూతన రోస్టర్ విధానంలో అవసరమైన సవరణలు చేపట్టి అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కల్పించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.గురువారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో ర్యాకం శ్రీరాములు అధ్యక్షతన రోస్టర్ పాయింట్ల సవరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాల జేఏసీ జిల్లా అధ్యక్షులు ఆస లక్ష్మణ్, ఎంసీఎఫ్ కోర్ కమిటీ సభ్యులు తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, రాజ్యాంగ నిబంధనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కులాల వారీగా జనాభా నిష్పత్తి, విద్యా, ఉద్యోగ రంగాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యం, సామాజిక వెనుకబాటుతనంపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే రిజర్వేషన్ల కేటాయింపులు జరగాలని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గానికి కేటాయించిన ఐదు శాతం రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలో పలు అభ్యంతరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం పునఃపరిశీలన చేసి, న్యాయబద్ధమైన సవరణలు చేపట్టాలని కోరారు.ఉద్యోగ నియామకాలు, రిజర్వేషన్ల అమలులో ఏ ఒక్క సామాజిక వర్గానికీ అన్యాయం జరగకుండా పారదర్శకమైన విధానాన్ని అనుసరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రధాన లక్ష్యం సామాజిక న్యాయం సాధించడమే తప్ప, ఒక వర్గానికి అన్యాయం చేయడం కాద

# తల్లిదండ్రులుబిఉపాధ్యాయుల సమావేశం




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:కొండపాక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం రోజు విద్యార్థినుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, భవిష్యత్ పై తల్లిదండ్రులతో,సమావేశం నిర్వహించారు. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి గురించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి చర్చించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్ నాయక్ తెలిపారు. సమావేశంలో విద్యార్థుల పరీక్షల ఫలితాలు, సబ్జెక్టుల వారీగా మార్కులు, అభ్యసన సామర్థ్యాన్ని తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా లేదా అనే విషయంపై సమీక్షించారు. చదవడం, రాయడం, గణితం వంటి అంశాల్లో వెనుకబడిన విద్యార్థినులను గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అంతేకాకుండా క్రమశిక్షణ, ప్రవర్తన, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడం గురించి తల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఇంటి వద్ద పిల్లల చదువును ఎలా పర్యవేక్షించాలో తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతిరోజూ పిల్లలను పాఠశాలకు పంపించడం, పిల్లలు గైర్హాజరైతే ఉపాధ్యాయులకు తెలియజేయడం, ప్రతిరోజూ పాఠశాలలో ఏమి నేర్చుకున్నారో అడగడం, ఇంటి వద్ద ప్రతిరోజూ చదువుకునేలా చేయడం, ప్రతి పేరెంట్ టీచర్స్ మీటింగ్ కి హాజరవ్వడం, నెలకు ఒకసారి ఉపాధ్యాయులను కలిసి పిల్లల ప్రగతిని తెలుసుకోవడం లాంటి ఆరు విద్యా సంబంధిత ప్రతిజ్ఞలను తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి విద్యార్థి అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని, పాఠశాల తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని హెచ్ఎం, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పిటీఎం అనేది కేవలం సమావేశం కాదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి చేసే ఒక మంచి ప్రయత్నమని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల బలాలు, మెరుగైన ఫలితాలు సాధనకు చర్యలపై ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా అస్మిత రగ్బీ పోటీల విజేతలు మెదక్, ఖమ్మం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 05: సంగారెడ్డి జిల్లా వోక్సన్ యూనివర్సిటీ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 15 బాలికల అస్మిత రగ్బీ పోటీలలో 16 జిల్లాలు పాల్గొనగా మొదటి స్థానం ఖమ్మం,రెండవ స్థానం నల్గొండ ,మూడవ స్థానం వనపర్తి సాధించింది.అండర్ 18 విభాగంలో 12 జిల్లాలు పాల్గొనగా మెదక్ జిల్లా మొదటి స్థానం,నల్గొండ జిల్లా రెండవ స్థానం,మూడవ స్థానం ఖమ్మం జిల్లా సాధించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య, వోక్స్ యూనివర్సిటీ స్పోర్ట్స్ ఇన్చార్జి విశాల్,రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కరణం గణేష్ రవికుమార్ పాల్గొనగా రగ్బీ ఇండియా అబ్జర్వర్ నోయెల్ మ్యాత్యు, ఫిసియో డాక్టర్ అర్జున్ ప్రసాద్, డాక్టర్ రాంబాబు రగ్బీ టెక్నికల్ ఇంచార్జ్ సాయి చరణ్,శేషు,శ్రీధర్, మహేష్,చంద్రకళ పాల్గొన్నారు.

# కనబడుటలేదు, కేసు నమోదు చేసిన పోలీసులు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 05: చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామానికి చెందిన దండమైన నాగరాజు ( 35 ), పది రోజుల క్రితం తన భార్యతో సంసార విషయంలో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయినాడు అతని గురించి చుట్టుపక్కల, బంధువుల వద్ద ఎంత వెతికిన ఆచూకీ తెలియకపోయేసరికి, అతని భార్య వర్ధం యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చేగుంట ఎస్సై చైతన్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కొండపాక మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి... సర్వసభ్య లో పలు తీర్మానాలకు ఆమోదం




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ : కొండపాక రైతు వేదికలో మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం గురువారం రోజున నిర్వహించారు.మండల ప్రత్యేక అధికారి టి. గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు,సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు.కొండపాక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మండలంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ రంగానికి ఏర్పడిన నష్టాలను పరిగణనలోకి తీసుకుని రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు కొండపాక మండలాన్ని తక్షణమే 'కరువు మండలంగా'ప్రకటించాలని ప్రభుత్వం సంబంధిత ఉన్నతాధికారులను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సర్పంచుల గౌరవ వేతనం పెంపు చేయాలనిస్థానిక స్వపరిపాలనలో రాత్రింబవళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి శ్రమిస్తున్న సర్పంచుల బాధ్యతలకు తగిన గుర్తింపు నిస్తూ, వారి గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు.శాసనమండలి (ఎమ్మెల్సీ ) స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించడం,స్థానిక సంస్థల ప్రతినిధులైన సర్పంచులకు ఎమ్మెల్సీ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించి వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగింది.ఎల్-నినో దుష్ప్రభావాన్ని, తీవ్రతను తగ్గించేందుకు వీబీ గ్రామ్ జి పథకం కింద నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గ్రామంలో మ్యాజిక్ ఇంకుడు గుంతలు (మ్యాజిక్ సోక్ పిట్స్ ), సామూహిక ఇంకుడు గుంతలు (కమ్యూనిటీ సోక్ పిట్స్ ), బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు (బోరెవెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ ) వ్యవసాయ క్షేత్ర గుంటల (ఫార్మ్ పాండ్స్ ) నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు తాగునీరు, విద్యుత్ సరఫరా, వ్యవసాయం, రెవెన్యూ , గ్రామీణాభివృద్ధి సంక్షేమ పథక అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) ఆర్. వెంకటేశ్వర్లు, తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, మార్కెట్ కమిటీ ( ఏఎంసి ) చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు మండలంలోని సమస్త గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ దరఖాస్తులను పరిశీ లించిన జెడ్పీ సీఈఓ ఎల్లయ్య




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 05:చేగుంట మండలంలోని చందాయిపేట, పెద్ద శివునూరు, చిన్న శివునూరు గ్రామపంచాయతీలో చేయూత పింఛన్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీవో చిన్నారెడ్డి తో కలిసి పింఛన్ దరఖాస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. దరఖాస్తుదారుల అర్హతలు, సమర్పించిన పత్రాలు, ఇతర వివరాలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు అందేలా చూస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, రాజు, శ్రీకాంత్ సర్పంచులు పాల్గొన్నారు.